**జయప్రదంగా జరిగిన అఖిలభారత మహాసభ**

బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ 8వ అఖిలభారత మహాసభ కామరాజ్ అరంగం, చెన్నై లో 31.12.2016 నుండి 3.1.2017 వరకు జయప్రదంగా జరిగింది.

ప్రధాన కార్యదర్శి నివేదికను మరియు కోశాధికారి ప్రవేశ పెట్టిన జమాఖర్చుల లెక్కలను మహా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 1.1.2017 నుండి వేతన సవరణ, బి ఎస్ ఎన్ ఎల్ పరిరక్షణ , పెండింగు డిమాండ్ల పరిష్కారం, బి ఎస్ ఎన్ ఎల్ ఉద్యోగుల మరియు కార్మిక వర్గ ఐక్యపోరాటాలను బలోపేతం చేయటం, మత సామరస్యాన్ని లౌకిక తత్వాన్ని బలపరచటం, సుప్రీంకోర్టు తీర్పుననుసరించి సమాన పనికి సమాన వేతనం, రష్యాలో 1917 లో సోషలిస్టు విప్లవం జరిగి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా సోషలిజం ఆవశ్యక తను ప్రచారం చేయటం, నోట్ల రద్దు, నగదు రహిత ఆర్థిక వ్యవస్థ పేరుతో ప్రభుత్వము సృష్టించిన సమస్యల పరిష్కారం తదితర తీర్మానాలను మహ సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ సెక్రటరీ కా.జె.సంపత్ రావు, కర్నాటక సర్కిల్ సెక్రెటరీ కా. సి.కె.గుండన్న, కేరళ సర్కిల్ సెక్రటరీ కా. కె.మోహన్ లతో ఏర్పడిన త్రిసభ్య ఎన్నికల కమిషన్ అధ్వర్యంలో ఆఫీసు బేరర్ల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. కా.బల్బీర్ సింగ్ ( పంజాబ్) అధ్యక్షులుగా, కా. పి. అభిమన్యు ( తమిళనాడు) ప్రధాన కార్యదర్శిగా, కా. స్వపన్ చక్రవర్తి ( త్రిపుర) ఉప ప్రధాన కార్యదర్శిగా , కా. గోకుల్ బోరా (అస్సాం) కోశాధికారిగా ఎన్నికయ్యారు. మన సర్కిల్ నుండి కా. పి.అశోకబాబు ఉపాధ్యక్షులుగా, కా. జి.మోహన్ రెడ్డి ( తెలంగాణ) నిర్మాణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

వేతన సవరణ, టవర్ కంపెని ఏర్పాటు ఆపుదల, బి ఎస్ ఎన్ ఎల్ పరిరక్షణ , పెండింగు డిమాండ్ల పరిష్కారం కోసం బలమయిన ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలని, మరియు కార్మిక వర్గ ఐక్య పోరాటాలను బలపరచే కర్తవ్యం నెరవేర్చాలని ఒక ఉత్తేజకరమయిన సందేశాన్ని మహాసభ ప్రకటించింది.